ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 09.04.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మెదక్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి నిర్వహించిన సమావేశంలో పాల్గొని ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించినందుకు 106 మంది ప్రభుత్వ ఉద్యోగులను ఎన్నికల కమీషన్ సస్పెండ్ చేసింది.

2. తాగునీరు నీటిసరఫరా విషయంలో హైదరాబాద్ ని బెంగుళూర్ తో పోల్చడం సరికాదని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ చెప్పారు.

3. వివిధ పంటలకు రుణ పరిమితి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సాంకేతిక కమిటి బ్యాంకర్లకు సిఫారసు చేసింది.

4. క్రోధినామ సంవత్సర ఉగాది పర్వ దినాన్ని ఈరోజు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆనందోత్సాహలతో జరుపుకుంటున్నారు.

**SUSPEND:**

మెదక్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి సిద్దిపేటలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన 106 మంది ప్రభుత్వ ఉద్యోగులను ఎన్నికల కమీషన్ సస్పెండ్ చే సింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకే వారిని సస్పెండ్ చేసినట్లు ఎన్నికల కమీషన్ పేర్కొంది. మెదక్ లోక్ సభ నియోజకవర్గ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, సుడా మాజీ ఛైర్మన్ రవిందర్ రెడ్డి, ఇతర నాయకులు ఎలాంటి అనుమతులు లేకుండా ఈనెల

7న సిద్దిపేట లోని రెడ్డి కళ్యాణ భవన్ లో ఉపాధి హామీ సెర్ప్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. దీంతో వెంకట్రామిరెడ్డి, రవిందర్ రెడ్డి లపై కూడా కేసు నమోదు చేశారు.

**PTC**

**VIKAS RAJ:**

రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలిగించేలా ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాజకీయ పార్టీలను హెచ్చరించారు. ప్రచార సభలకు కూడా అనుమతి తప్పనిసరని స్పష్టం చేశారని, ఈనెల 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని వికాస్ రాజ్ తెలిపారు.

**DESK**

**SEIZURE:**

రాష్ట్రంలో ఎన్నికల ముందు పట్టబడిన నగదు, బంగారం, మద్యం, ఇతర ఉచితాల విలువ 71 కోట్ల 73 లక్షల రూపాయలకు చేరాయని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న బంగారం, వెండి నగల విలువ 10 కోట్ల 33 లక్షల రూపాయలని తెలిపారు. ఇప్పటి వరకు 15 కోట్ల 49 లక్షల రూపాయల విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారని, 6 కోట్ల 2 లక్షల రూపాయల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

**PN**

**SC:**

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ లేదా తమపై ఆధారపడిన వారికి చెందిన ప్రతి చరాస్థిని బహిర్గతం చేయాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు ఈరోజు పేర్కొంది.

**DESK**

కిషన్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈరోజు హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ... కష్టపడి సాధించుకున్న తెలంగాణను గత దశాబ్ద కాలంగా చంద్రశేఖరరావు కుటుంబం స్వార్థం కోసం ఉపయోగించుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పరిస్థితి ఇంకా దారుణంగా ఉందని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఒకే రకమైన డిఎన్ఏ ఉందని, కాంగ్రెస్ నెహ్రూ కుటుంబ శాఖ అని, బిఆర్ఎస్ కెసిఆర్ కుటుంబ శాఖ అని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని 17 స్థానాల్లో బిజెపి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని తెలంగాణ ప్రజలను కిషన్ రెడ్డి కోరారు.

డెస్క్

WATER:

తాగునీటి సరఫరా విషయంలో హైదరాబాద్ ని బెంగళూర్ తో పోల్చడం సరికాదని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ స్పష్టం చేశారు. బెంగళూరు లాంటి పరిస్థితి మనకు ఎప్పటికి రాదని ఆయన స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో బోర్లు ఎండిపోవడంతో తాగునీటి ట్యాంకర్ల డిమాండ్ పెరిగిన మాట వాస్తవమే అయినప్పటికి ఈ వేసవిలో హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం ఎలాంటి ఆందోళన చెదవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు. రోజు హైదరాబాద్ లో 2,610 మిలియన్ లీటర్ల తాగునీటిని అందిస్తున్నామని, 13 మిలియన్ల కుటుంబాలకు ఈ నీరు అందుతుందని, కానీ బెంగళూరు లోని 12.9 మిలియన్ల కుటుంబాలకు కేవలం 1,460 మిలియన్ లీటర్ల తాగునీరు అందిస్తున్నారని ఆయన వివరించారు. అంతేకాకుండా తాగునీటి అవకసరాల కోసం 22 అదనపు ఫిల్లింగ్ స్టేషన్లు, 200 వాటర్ కియోస్కీలను ప్రతిపాదించామని తెలిపారు. ట్యాంకర్లపై ఆధారపడే 31 వేల

కుటుంబాలకు 18 ఎన్జీవోలు సహాయం చేస్తూ వర్షపు నీటిని ఒడిసిపట్టే రేయిన్ పిట్లు ఉండేలా చూస్తున్నారని దాన కిషోర్ తెలిపారు.

DESK

**EID:**

ఇస్లామిక్ నెల షవ్వాల్ ప్రారంభ తేది, ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను నిర్ణయించడానికి చంద్ర వీక్షణ కమిటీ అని పిలిచే సదర్ మజ్లీస్ - ఏ – ఉలామా - డెక్కన్ రూట్ హిలాల్ కమిటీ ఈ సాయంత్రం సమావేశం కానుంది. దేశంలో ఈద్ ఉల్ ఫితర్ తేదిని నెలవంక చూసిన తర్వాత నిర్ణయిస్తారు. ఈరోజు కనిపిస్తే మన దేశంలో ఈద్ రేపు జరుపుకుంటారు. లేకపోతే గురువారం జరుపుకుంటారు.

**DESK**

**CREDIT:**

వివిధ పంటలకు రుణ పరిమితి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సాంకేతిక కమిటి బ్యాంకర్లకు సిఫారసు చేసింది. ఎకరం వరికి ఇకపై 42 నుంచి 45 వేల రూపాయల వరకు పంట రుణం ఇవ్వాలని కమిటి సిఫారసు చేసింది. పత్తికి 44 నుంచి 46 వేలు , మొక్కజన్నకు 32 నుంచి 34 వేలు , పసుపుకు 87 వేల రూపాయల వరకు రుణాలు ఇవ్వాలని నిర్దేశించింది. ఆయిల్ పామ్ కు 42 నుంచి 44 వేల వరకు , మిర్చికి 80 నుంచి 84 వేల రూపాయల వరకు , టమాటకు 50 నుంచి 55 రూపాయల వరకు రుణాలు ఇవ్వాలని బ్యాంకులకు సూచించింది. అలాగే గొర్రెలు , మేకల యూనిట్లకు కూడా రుణ పరిమితి పెంచాలని సూచించింది.

**DESK**

ఉగాది

క్రోధినామ సంవత్సర ఉగాది పర్వ దినాన్ని ఈరోజు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆనందోత్సాహలతో జరుపుకుంటున్నారు. పల్లెలు , పట్టణాలు పండగ శోభను సంతరించుకున్నాయి. కొత్త

సంవత్సరంలో శాంతి, సౌక్యాలు కలగాలని కోరుకుంటూ ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో తిరుమల , శ్రీశైలం, తెలంగాణలో వేములవాడ, భద్రాచలం మొదలైన పుణ్య క్షేత్రాలు ఉగాది ఆస్థానాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో పంచాంగ శ్రవణాలు , కవి పండిత సత్కారాలు , సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. ఉగాది పర్వదిన సందర్భంగా గవర్నర్ సిపి రాధాకృష్ణన్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ కార్యాలయం గాంధిభవన్ లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. మంత్రి జూపల్లి కృష్ణారావు కొత్త పంచాంగాన్ని విడుదల చేశారు. వేద పండితులు శ్రీనివాస మూర్తి పంచాంగ శ్రవణం చేశారు.

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు , కేంద్ర మంత్రి పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిషన్ రెడ్డి క్రోధినామ సంవత్సరం చాలా ప్రాధాన్యత కలిగిన సంవత్సరమని ఈ ఏడాదే పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయని అన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రజలకు మరింత సేవలందించే ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్ లో కూడా ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్ లోని స్వర్ణ భారత్ ట్రస్ట్ లో నిర్వహించిన ఉగాది వేడుకల్లో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొని తెలుగు ప్రజలందరికి శ్రీ క్రోధిమాన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సిపి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

డెస్క్

**BHATTI:**

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిర క్యాంపు ఆఫీస్ లో ఉగాది పర్వదినాన్ని జరుపుకున్నారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన నాయకులు, అభిమానులు, కార్యకర్తలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ఆకాంక్షించారు.

**SDP**

RAINFALL:

ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రుతు పవనాల కారణంగా దేశంలో సాధారణ వర్షపాతం నమోదవుతుందని ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కై మెట్ అంచనా వేసింది. రాష్ట్రంలోని మధ్య, పశ్చిన ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో సాధారణ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈశాన్య భారతంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుంది ఆ సంస్థ అంచనా వేసింది.

DESK

**RAINS:**

తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో రాబోయే రెండు రోజుల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని చోట్ల గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదుగాలులు వీచే అవకాశం ఉందని కూడా వాతావరణ కేంద్రం తెలిపింది.

**PN**

NSUI:

భారత జాతీయ విద్యార్థి సంఘం NSUI ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హైదరాబాద్ గాంధీభవన్ లో జరిగాయి. NSUI రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. వెంకట్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు.

SDP

HELPLINE:

ఈ వేసవిలో ప్రజల తాగునీటి సమస్యల పరిష్కారం కోసం మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు నస్పూర్ మున్సిపల్ ఛైర్మన్ చిట్యాల సతీశ్ తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్ 95550 35732 కు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఫోన్ ద్వారా తాగునీటి ఇబ్బందులు చెప్పవచ్చన్నారు.

PTC



**I P S :**

Senior IPS officer Rajiv Ratan died today following a cardiac arrest at a private hospital in Hyderabad. Ratan, an IPS officer of 1991 batch, aged about 60, was serving as Director General of Telangana Vigilance and Enforcement. Ratan, headed the vigilance and enforcement inquiry, appointed by the state government on the Medigadda barrage of Kaleshwaram project. During his stint, the IPS officer worked as Karimnagar Superintendent of Police, Director General of State Fire Services, Inspector General to Hyderabad Region, and Police Housing Corporation MD, a release said. Telangana In charge Governor CP Radhakrishnan and Chief Minister Revanth Reddy expressed shock over the sudden demise of Ratan. Revanth Reddy remembered the remarkable services rendered by the departed IPS officer to the police department in the state for a long time. The chief minister said that Telangana society will always remember him for his efficient and honest services.

12 MSL

**K A V I T H A:**

The Rouse Avenue Court today extended the judicial custody of Bharat Rashtra Samithi (BRS) MLC K Kavitha till April 23 in relation to the excise policy money laundering case. The Special Judge, Kaveri Baweja allowed the plea of the Enforcement Directorate, stating that she’s made attempts to influence the witnesses, and tampered with evidence and hence her judicial custody should be extended by 14 days. Meanwhile Kavitha today wrote a letter to CBI judge claiming that she was arrested based on statements on a few people who kept changing their statements and political alliances. In a four-page letter released to the media after her judicial custody was extended to April 23, Kavitha stressed that she has neither any involvement nor financial benefits with the case. She asked the